క్లుప్తంగా

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా లక్ష్మణ్



కామారెడ్డి టౌన్: ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా మార్వాడి లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజేందర్, ఉపాధ్యక్షుడిగా కలీముద్దీన్, రాజు, లక్ష్మీనర్సింలు, కోశాధికారిగా రాజిరెడ్డిలను ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు వారు అన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆందోళన



సదాశివనగర్(ఎల్లారెడ్డి): పద్మాజీవాడి గ్రామానికి వెళ్లే బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గ్రామస్తులు రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామ స్టేజీ వద్ద బస్ షెల్టర్, డ్రైనేజీ, లైటింగ్‌తో పాటు బోరు నుంచి చౌరస్తా వద్ద గల మంచి నీళ్ల ట్యాంక్‌కు పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐ సంతోష్‌కుమార్‌ను కలిసి విన్నవించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. వీడీసీ చైర్మన్ మడి పెద్ది ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫైళ్లను తక్షణమే పరిష్కరించాలి



బాన్సువాడ రూరల్: భవన నిర్మాణ కార్మికులకు కార్మికశాఖ ద్వారా రావాల్సిన డెలివరీ, మ్యారేజ్, సహజ, ప్రమాదవశాత్తు మరణాలకు రావాల్సిన ఆర్థిక సహాయం దరఖాస్తులు ఆర్నెళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్‌రాములు తెలిపారు. మంగళవారం ఆయన బాన్సువాడలోని సహాక కార్మికశాఖ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్యాలయంలో సహాయ కార్మిక అధికారి మహ్మద్ ఇబ్రాహిం జుబేర్‌కు వినతి పత్రం అందించారు.

కౌమార దశపై అవగాహన

లింగంపేట(ఎల్లారెడ్డి): కౌమార దశలో వచ్చే మార్పులపై పర్మళ్ల, శెట్పల్లి, పొల్కంపేట గ్రామాల ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10 తరగతులకు చెందిన బాలికలకు వర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అవగాహన కల్పించారు. కౌమార దశలో వచ్చే మార్పులు రుతుచక్రం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధులు, రక్తహీనత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల బాలికల రక్షణ కోసం ఏర్పడిన చట్టాలను వివరించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం విజేతలకు బహుమతులు అందజేశారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సాయిబాబా, నిహారిక, నర్సింలు, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, వేణుగోపాల్, సందీప్ పాల్గొన్నారు.

ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం



మాచారెడ్డి/కామారెడ్డిటౌన్: హైదరాబాదులోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హైబిజ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డును పాల్వంచ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.గోవర్ధన్ రెడ్డికి అందజేశారు. విద్య, సామాజిక రంగాలలో కృషి చేసిన హెడ్మాస్టర్లకు ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణలోని 33 జిల్లాలలో జిల్లాకు ఒకరికి ఈ అవార్డు లభించింది. కామారెడ్డి జిల్లా నుంచి తనకు ఈ అవార్డు రావడం పట్ల పాల్వంచ హెచ్ఎం గోవర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

కళాకారుడికి అభినందనలు



పిట్లం(జుక్కల్): ఇటీవల హైదరాబాద్‌లో పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా అవార్డుని అందుకున్న బ్లూబెల్స్ హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడు దేవాగౌడ్‌ను మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్‌రెడ్డి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ.. దేవాగౌడ్ 15 సంవత్సరాల నుంచి వృత్తి ఉపాధ్యాయుడిగా, ప్రవృత్తి జానపద కళాకారుడిగా కొనసాగుతున్నాడని అన్నారు. మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మల్టీ టాలెంటెడ్ పర్సన్‌గా దేవాగౌడ్ పేరు నమోదు కావడం అరుదని పేర్కొన్నారు.



మాచారెడ్డిలో..



భిక్కనూరులో ..



దోమకొండలో ..

మాట మార్చడం సమంజసం కాదు



జిల్లా కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సాక్షి నెట్‌వర్క్: రైతు భరోసా పేరిట మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను కార్యకర్తలతో కలిసి దహనం చేశారు. రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకోలతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయమేర్పడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రైతులకు ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని, పంటలు పండించే భూములకే ఇస్తామని మాట మార్చడం సమంజసం కాదన్నారు. రూ.15 వేల చొప్పున రైతు భరోసా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.



బీబీపేటలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



నస్రుల్లాబాద్‌లో..



రామారెడ్డిలో..

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి టౌన్: కామారెడ్డి నియోజకవర్గంలోని సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మంగళవారం చెక్కులను అందజేశారు. సీఎంఆర్ఎఫ్ 140, కల్యాణలక్ష్మి 405 చెక్కులను పంపిణీ చేశారు.

బీబీపేట: మండల వ్యాప్తంగా 34 కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, 14 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

దోమకొండ: మండల కేంద్రంలో 44 మందికి కల్యాణలక్ష్మి, ఇద్దరికి షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తహసీల్దార్ సంజయ్‌రావ్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈవో కృష్ణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, తదితరులున్నారు.

భిక్కనూరు: ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ ఎంపీడీవో రాజకిరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: అన్నారం రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సాయిరాం గౌడ్, మండల జనరల్ సెక్రెటరీ రాజశేఖర్, బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపు గంగారాం, అన్నారం గ్రామ బీజేపీ అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: మాచారెడ్డి, పాల్వంచ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్వేత, సూపరింటెండెంట్ శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రామసంఘం ఉపవిధులపై శిక్షణ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): స్థానిక ఐకేపీ కార్యాలయంలో మంగళవారం మండల సమాఖ్య ప్రతినిధులకు మారిన మ్యాక్స్ చట్టం ఉపవిధులపై శిక్షణ ఇచ్చారు. మారిన మ్యాక్స్ చట్టం ప్రకారం సభ్యుల ఎన్నిక తీరును ఏపీఎం జగదీశ్ కుమార్ వివరించారు. సమాఖ్యలలో సభ్యుల ఎన్నిక విధానం, విధులు, బాధ్యతల గురించి తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత మారిన చట్టం అమల్లోకి వస్తుందని చెప్పారు. మండల సమాఖ్య అధ్యక్షులు శాంత తదితరులు పాల్గొన్నారు.

బగళాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డిలో బగలాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. భక్తులు రేవంత్, మర్మల్ల వెంకటేశం, సతీష్ తదిరులున్నారు.

బీజేపీ బూత్ కమిటీలకు అధ్యక్షుల నియామకం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ధర్మారావ్ పేట్ గ్రామంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో బూత్ కమిటీల అధ్యక్షులను ఎన్నుకున్నట్లు మండలాధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. గ్రామంలోని 55, 56 బూత్‌లకు అధ్యక్షులుగా కోరబోయిన కిషన్, మామిడి అనిల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైకుంఠ ఏకాదశికి రావాలని షబ్బీర్ అలీకి ఆహ్వానం



దోమకొండ: మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఈనెల 10 నుంచి జరుగనున్న వైకుంఠ ఏకాదశికి రావాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ ప్రతినిధులు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కుర్ర బాపురెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశబోయిన శ్రీనివాస్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, గాజులపల్లి శేఖర్, ఆరేపల్లి సంతోష్ పాల్గొన్నారు.

పొంగులేటిని కలిసిన మలిదశ ఉద్యమకారులు



బాన్సువాడ : బాన్సువాడకు చెందిన మలిదశ ఉద్యమకారులు మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మలిదశ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సానుకూలంగా స్పందించారని వారన్నారు.

సమాచారం..

క్రైస్తవ మహిళలకు కుట్టు మిషన్లు

కామారెడ్డి అర్బన్: క్రిస్టియన్(మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్లు అందజేయబోతున్నారని.. అర్హులు ఈ నెల 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి టి.దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు కుట్టు శిక్షణ పొంది ఉండాలని, నిరుద్యోగ పేద క్రైసవ మహిళలై ఉండాలన్నారు.

వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

బీబీపేట: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నేడు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ఉదయం నిర్వహించనున్నట్లు మండల విద్యుత్ అధికారి విజయ్ భాస్కర్ మంగళవారం తెలిపారు. బీబీపేట, దోమకొండ, భిక్కనూర్, రాజంపేట మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి అర్బన్: రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి ద్వారా వివిధ సంస్థలు, ఫ్యాక్టరీలు, దుకాణాలు, ధార్మిక సంస్థల్లో కార్మికులుగా పనిచేస్తున్న వారి పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు కామారెడ్డి సహాయ కార్మిక కమిషనర్ కోటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 సంవత్సరంలో పదవ తరగతి నుంచి పీజీ వరకు వివిధ కోర్సుల్లో పాసైన వారు స్కాలర్‌షిప్‌లకు ఫిబ్రవరి 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమాచారం కోసం కామారెడ్డిలోని తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు భిక్కనూరు, లక్ష్మీదేవునిపల్లి, తలమడ్ల, గుర్జకుంట, తిప్పాపూర్, బస్వాపూర్, జంగంపల్లి గ్రామాల్లో బుధ, గురువారాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ సంకీర్త్ మంగళవారం తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు.

రేపు ముగ్గుల పోటీలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో గురువారం ముగ్గుల పోటీలను బీజేపీ నేత కోనేరు శశాంక్(ఎన్ఆర్ఐ) సహకారంతో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు సున్నం సాయిలు తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.2,516, రెండో బహుమతి రూ.1616 మూడో బహుమతిగా రూ.1016 నగదు అందిస్తామన్నారు. బుధవారం సాయంత్రం వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

వికలాంగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో మంగళవారం వికలాంగుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాల్‌రాజ్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షులు లక్ష్మి, కొత్తొంతల్ల యాదగిరి, రాజిరెడ్డి, రమేశ్, రాములు, బాల్‌రాజు, బాల్‌రాజవ్వ తదితరులు ఎన్నికయ్యారు.

నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు

- సదాశివనగర్ బీసీ కాలనీలో అస్తవ్యస్తంగా వేసిన అతుకుల సీసీ రోడ్డు
- క్యూరింగ్ చేయకపోవడంతో తేలుతున్న కంకర



సదాశివనగర్ బీసీ కాలనీలో క్యూరింగ్ చేయకుండా వదిలేసిన సీసీ రోడ్డు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గతంలో వేసిన సీసీ రోడ్డులో నాణ్యత లేకపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దీంతో రూ.లక్షల ప్రజాధనం వృథా అయింది. క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. సీసీ రోడ్డుపై గుంతలు ఉండటంతో మరమ్మతుల నిమిత్తం ఎమ్మెల్యే రూ.2 లక్షలు కేటాయించారు. రోడ్డుపై అక్కడక్కడ సీసీ వేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నారు. క్యూరింగ్ చేయకపోవడంతో నాలుగు రోజులకే కంకర తేలుతోంది. అధికారుల పర్యవేక్షణ లేక కంకర తేలుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై మండల పీఆర్ఏఈ సురేష్‌ను వివరణ కోరగా.. తన దృష్టికి రాలేదని, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని అన్నారు.

అవకతవకలపై విచారణ జరపాలి



కామారెడ్డి టౌన్: జిల్లా ఉపాధి కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై పూర్తి విచారణ జరపాలని కోరుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యాలయంలో పని చేస్తున్న జిల్లా అధికారితోపాటు పలువురు సిబ్బంది ఉద్యోగ నియామకాల్లో భారీగా అవకతవకలను పాల్పడుతున్నారని మంత్రికి వివరించారు. బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, బీసీ విద్యార్థి సంఘాల జిల్లా అధ్యక్షులు సందీప్‌కుమార్, అరుణ్, సురేష్, నాగరాజు తదితరులున్నారు.

'ఆటో కార్మికులను ఆదుకోకపోతే ఉద్యమిస్తాం'



కామారెడ్డి అర్బన్: మహిళలకు ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆటో కార్మికులు ఉపాధి కరువై కొట్టుమిట్టాడుతున్నారని ఆటో జేఏసీ జిల్లా అధ్యక్షుడు బోదాసు నర్సింలు అన్నారు. మంగళవారం ఆటో జేఏసీ సమావేశం నిర్వహించి నర్సింలు మాట్లాడారు. ఆటో కార్మికులను ఆదుకోవడానికి ఆసరా అందిస్తామన్న ప్రభుత్వం మాట తప్పిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఆటో జేఏసీ జిల్లా కార్యదర్శి కుర్లం రాజశేఖర్, కోశాధికారి ఆరే కృష్ణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి



కామారెడ్డి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



నస్రుల్లాబాద్‌లో తహసీల్దార్ బావయ్యకు..



ఎల్లారెడ్డిలో తహసీల్దార్ మహేందర్‌కు..

సాక్షి నెట్‌వర్క్: జిల్లా కేంద్రంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సమక్షంలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించి ఓబీసీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్లకు బీజేపీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. బీసీల సంక్షేమ కోసం ప్రత్యేక సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేసి రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. అలాగే బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు.



మాచారెడ్డిలో..



బాన్సువాడలో సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం

అరెస్ట్ భయంతో ధర్నాలు చేయడం సిగ్గుచేటు



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

ఎల్లారెడ్డి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్టు చేస్తారనే భయంతో బీఆర్ఎస్ నాయకులు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ వారి తరఫున ధర్నాలు చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ నేత, మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ విమర్శించారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్, రైతులకు రుణమాఫీ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. నాయకులు వెంకట్రాంరెడ్డి, సామెల్, ఉషాగౌడ్, సంజీవరెడ్డి, తదితరులున్నారు.

నిరుపేదల సంక్షేమానికి కృషి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నిరుపేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ కో–ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సూచించారు. గోపాల్‌పేటలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వారు అవగాహన కల్పించారు. నేతలు శేఖర్, సుధాకర్, యాదగిరి, ఫారూక్, అలీమొద్దీన్ పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

తాడ్వాయి9ఎల్లారెడ్డి): కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కాంగ్రెస్ ఎస్సీసెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు మద్దెల భాగయ్య అన్నారు. తాడ్వాయి పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఎస్సీ సెల్ నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కష్టపడి పనిచేసేవారికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రాజేందర్, ఎస్సీసెల్ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం

గాంధారి(ఎల్లారెడ్డి): మండల పరిధిలోని గుర్జాల్, బూర్గుల్ ఎంపీటీసీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బ్రాహ్మణపల్లిలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజు, కామెల్లి బాల్‌రాజు తెలిపారు. కార్యకర్తలను సమన్వయపరిచి పలు సూచనలు చేసినట్లు చెప్పారు. నాయకులు లైన్ రమేష్, సంగని బాబా, నీల రవి పాల్గొన్నారు.

సంక్షిప్తం

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్థిక సహాయం

కామారెడ్డి టౌన్: మున్సిపల్ నీటి సరఫరా విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు మొహమ్మద్ హసన్ షరీఫ్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కౌన్సిలర్ మమత, సానిటరీ ఎస్సై నగేష్ ఉన్నారు.

సుల్తాన్‌నగర్ జీపీ తనిఖీ

నిజాంసాగర్(జుక్కల్): సుల్తాన్ నగర్ జీపీని మంగళవారం స్థానిక ఎంపీడీవో గంగాధర్ తనిఖీ చేశారు. జీపీ రిజిస్టర్లను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి రవి రాథోడ్ తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం..

నిజాంసాగర్(జుక్కల్): నర్వ గ్రామ అంగన్‌వాడి కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో గంగాధర్ తనిఖీ చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బలరాముడు, కారోబార్ జంగం ప్రభాకర్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిలో రేషన్ దుకాణాలు..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. ఏసీబీ ఏఎస్పీ శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో రేషన్ దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సురేష్, ఎస్సై శ్రీనివాస్‌రావు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

బిచ్కుంద(జుక్కల్): పుల్కల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, వైద్యులతో కలిసి ప్రారంభించారు. బాన్సువాడకు చెందిన ప్రైవేటు ఆస్పత్రి వైద్యులు, టీవీ చానల్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్డియాలజిస్ట్ అజేంద్ర శ్రీకాంత్, ఆర్థోపెడిక్ ఆదిత్య, డాక్టర్ వాగ్దేవి సామినేని 250 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు.

సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

నస్రుల్లాబాద్(బాన్సువాడ): దుర్కి గ్రామంలో కొనసాగుతున్న గిరిజన గురుకుల బాలికల పాఠశాల(హన్మాజీపేట్)లో 2025–26 విద్యా సంవత్సరంకు 5, 6, 9 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్యామల దేవి తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఫిబ్రవరి 1 చివరి తేది అన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు మాచారెడ్డి విద్యార్థిని

మాచారెడ్డి: జాతీయ స్థాయి హాకీ పోటీలకు మాచారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల తగిరంచ శ్రావ్య(ఫరీదుపేట) ఎంపికైనట్లు క్రీడల ఇన్‌చార్జి నర్సింలు మంగళవారం తెలిపారు. ప్రిన్సిపాల్ యాఖినొద్దీన్ హర్షం వ్యక్తం చేశారు.

బోరుబావి తవ్వకం పనులు ప్రారంభం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): పోచారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం బోరుబావి తవ్వకం పనులను మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడి ఉందని నాయకులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన బోరుబండిని పంపించారు.